10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
తెలంగాణ రౌండప్
గురువారం 7 నవంబర్ 2024 పేజీలు 8

# 'మేఘా' కాంట్రాక్టు రద్దు.. సర్కారుకు రూ.2 వేల కోట్ల ఆదా




**హైదరాబాద్ పెన్ పవర్:** గోదావరి ఫేజ్ – 2లో భాగంగా తలపెట్టిన కేశవాపురం రిజర్వాయర్ పనుల డిజైన్ ను ప్రభుత్వం చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ పనులు పొందిన మెఘా సంస్థ కాంట్రాక్టును కూడా రద్దు చేసింది. గత ప్రభుత్వం కొండ పోచమ్మ సాగర్ నుంచి కేశవాపురం రిజర్వాయర్ కు నీటిని తరలించి.. అక్కడి హైదరాబాద్ తాగు -2 లో


## సీఎం మాటలు కోటలు దాటుతున్నాయి...

# చేతలు గడప దాటడం లేదు

- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు
- ఐకేపీ కేంద్రాల ఏర్పాటు ఆలస్యం కావడంతో వడ్లు దళారుల పాలయ్యాయని మండిపాటు
- ఈ ప్రభుత్వం రైతుల కంట కన్నీరు పెట్టిస్తుందని ఆగ్రహం



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియ ర్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సీఎం మాటలు కోటలు దాటుతున్నాయి కానీ, చేతలు గడప దాటడం లేదని విమర్శించారు. ఈ దఫా 91 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొంటామని చెప్పి... సకాలంలో ఐకేపీ కేంద్రాలు ఏర్పాటు చేయలేదని, దీంతో రైతుల వడ్లు దళారుల పాలయ్యాయని విమర్శించారు. ఇది రైతు ప్రభుత్వం కాదని... రాబందు ప్రభుత్వమని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పలు ప్రాంతాల్లో రైతులు తమ వడ్లను స్థానిక రైస్ మిల్లర్లకు -2 లో



-2 లో

# గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

- సచివాలయం నుంచి రాజ్ భవన్ చేరుకున్న సీఎం
- కులగణనకు సంబంధించిన అంశాలపై వివరించిన సీఎం
- తన సోదరుడి కూతురు వివాహానికి ఆహ్వానించిన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్‌భవన్‌లో కలిశారు. ముఖ్యమంత్రితో పాటు పలువురు మంత్రులు కూడా రాజ్ భవన్‌లో గవర్నర్‌ను కలిశారు. వారు సచివాలయం నుంచి నేరుగా రాజ్

# హైడ్రా కూల్చివేతల భయం... బ్యాంకర్లకు భట్టి విక్రమార్క భరోసా

- ప్రజాభవన్‌లో బ్యాంకర్లతో భట్టివిక్రమార్క సమావేశం
- హైడ్రాపై ఆందోళన అవసరం లేదని స్పష్టీకరణ
- స్వయం సహాయక బృందాలకు రుణాలు ఇవ్వాలని సూచన



**హైదరాబాద్ పెన్ పవర్:**హైడ్రా విషయమై బ్యాంకర్లకు తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ధైర్యం చెప్పారు. బ్యాంకర్లు హైడ్రా కూల్చివేతల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రజాభవన్‌లో ఆయన బ్యాంకర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ వంటి ప్రభుత్వ విభాగాలు -2లో

# మేఘా కంపెనీ పాపంలో మీ వాటా ఎంత కేటీఆర్






**హైదరాబాద్ పెన్ పవర్:**మేఘా కంపెనీనీ బ్లాక్ లిస్టులో పెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేయడంపై సెటైర్లు వేశారు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. మేఘా కంపెనీని పెంచి పోషించేదు కేసీఆర్, కేటీఆర్ కాదా అని ప్రశ్నించారు. మేఘా కంపెనీని పాలు పెంచిన పాపంలో తండ్రీకొడుకులిద్దరికీ వాటా ఉందన్నారు. మిషన్ భగీరథ, కాళేశ్వరం కాంట్రాక్టులు అప్పజెప్పినందుకు మేఘా కంపెనీ ఎన్ని మూటలు ముట్టజెప్పిందో ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తే బాగుండేదని సెటైర్లు వేశారు ఎంపీ గడ్డం వంశీ కృష్ణ. మేఘా కంపెనీ బ్లాక్ లిస్ట్ లోపెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేయడంపై సోషల్ మీడియా ప్లాట్ ఫాం %శ% ద్వారా స్పందించారు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. "మేఘా కంపెనీని బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేయడాన్ని స్వాగతిస్తున్నాం.. ఆయన తండ్రి సీఎంగా, ఆయన మంత్రిగా ఉన్న ప్రభుత్వంలోనే మేఘా కంపెనీకి సుంకిశాల ప్రాజెక్టును కట్టబెట్టిన విషయం కేటీఆర్ గుర్తుచేసి ఉంటే బాగుండేది అన్నారు. పగిలిపోయిన మిషన్ భగీరథ పైపుల నుంచి కుంగిపోయిన కాళేశ్వరం దాకా మేఘా కంపెనీని పాలుపోసి -2 లో

## కుటుంబ సర్వేలో జాగ్రత్తలు వహించాలి..

- ఎన్యుమరేటర్‌లకి మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచనలు..
- రాష్టంలో ఎక్కడెక్కడ ఉన్నా..! ఒకచోట మాత్రమే కుటుంబ వవరాలు నమోదు చేయాలి..
- అవసరమైన చోట అదనపు సర్వే సిబ్బందిని సమకూర్చుకోవాలని నోడల్ అధికారులకి ఆదేశం..
- సర్వేలో భాగంగా రాంపల్లి,గోదుమకుంట, శామీర్ పేట్ గ్రామాలను సందర్శించిన కలెక్టర్ గౌతమ్..
- కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (లోకల్‌బాడీస్) రాధికా గుప్తా ఉన్నారు..

-3 లో

## సనాతన ధర్మాన్ని కాపాడుకుందాం..

- హిందూ దేవాలయాలపై దాడులకు వ్యతిరేకంగా నిజాంపేట్‌లో నిరసన..
- బీజేపీ నిజాంపేట్ అధ్యక్షుడు బిక్షపతి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ..
- సికింద్రాబాద్ ముత్యాలమ్మ టెంపుల్.. శంషాబాద్ హనుమాన్ ఆలయంలో నవగ్రహ విగ్రహాలపై దాడి.
- హిందూ దేవాలయాలపై మతోన్మాద శక్తుల దాడులను ప్రతి హిందూ ఖండించాలి..

-2 లో

# సనాతన ధర్మాన్ని కాపాడుకుందాం..







- హిందూ దేవాలయాలపై దాడులకు వ్యతిరేకంగా నిజాంపేట్‌లో నిరసన..
- బీజేపీ నిజాంపేట్ అధ్యక్షుడు బిక్షపతి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ..
- సికింద్రాబాద్ ముత్యాలమ్మ టెంపుల్.. శంషాబాద్ హనుమాన్ ఆలయంలో నవగ్రహ విగ్రహాలపై దాడి.
- హిందూ దేవాలయాలపై మతోన్మాద శక్తుల దాడులను ప్రతి హిందూ ఖండించాలి..

**దుండిగల్, పెన్ పవర్, నవంబర్ 6:** హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా బీజేపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు.. బుధవారం నిజాంపేట బిజెపి అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిరసన

కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు.. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో హిందూ సనాతన ధర్మంపై, వివిధ హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను హిందువులందరూ ఐక్యమత్యంగా ఎదుర్కోవాలని లేదంటే రాబోయే రోజుల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో హిందూ దేవాలయాలు అనేవి ఉండవని బిక్షపతి యాదవ్ తెలిపారు.. ఈ మధ్య కాలంలో హిందూ దేవాలయాలపై తరచూ దాడులు జరుగుతున్నది నిత్యం వివిధ మాధ్యమాలలో చూస్తున్నామని..! సికింద్రాబాద్ ముత్యాలమ్మ టెంపుల్ దాడి, అలాగే మొన్న శంషాబాద్ లోని ఎయిర్పోర్ట్ కాలనీలోని హనుమాన్ దేవాలయంలో నవగ్రహ విగ్రహాల పైన జరిగిన దాడి..! ఇలా రోజుకో ప్రాంతంలో హిందూ దేవాలయాలపై మతోన్మాద శక్తులు చేస్తున్న దాడిని ప్రతి హిందువు ఖండించాలని ఆయన అన్నారు.. పంచ భూతాలను సూర్యచంద్రాదులను నాశనం చేసే దమ్ముందా..? మా దేవి దేవతలపై దాడులు మీ తరం కాదని అన్నారు.. కాషాయ జెండా వాదులుగా తాము పర మతాలను గౌరవిస్తామని, అదేవిధంగా సనాతన ధర్మంపై హిందూ దేవాలయాలపై దాడికి వచ్చేవారిని తాటతీస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి, బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు అలాగే హైందవ సోదరులు వివిధ సంఘాల హిందూ నేతలు పాల్గొన్నారు..

## హైడ్రా కూల్చివేతల భయం... బ్యాంకర్లకు భట్టి విక్రమార్క భరోసా

- మొదటి పేజి తరువాయి

అన్ని అంశాలను పరిశీలించాకే నిర్మాణాలకు అనుమతి ఇస్తాయని స్పష్టం చేశారు. స్వయం సహాయక సంఘాలకు ఇచ్చిన రుణాల రికవరీ రేటు 98 శాతానికి పైగా ఉందని బ్యాంకర్లకు తెలిపారు. కాబట్టి వారికి పెద్ద మొత్తంలో రుణాలు ఇవ్వాలని సూచించారు. బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో ఉండాలని హితవు పలికారు.

## సీఎం మాటలు కోటలు దాటుతున్నాయి... చేతలు గడప దాటడం లేదు

- మొదటి పేజి తరువాయి

, దళారులకు విక్రయించుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఎన్నో మాటలు చెప్పింది... అధికారంలోకి వచ్చాక కనీసం ఒక్క మంత్రి కూడా కల్లాల వద్దకు వెళ్లి పరిస్థితిని చూడటం లేదన్నారు. బోనస్ ఇవ్వకుండా, వడ్లను కొనుగోలు చేయకుండా రైతులకు ప్రభుత్వం నష్టం చేస్తోందన్నారు. ఈ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటోందని... వారితో కన్నీ ళ్లు పెట్టిస్తోంద న్నారు.బీఆర్ఎస్ హయాంలో కలుపు తీయకముందే రైతుబంధు డబ్బులు వచ్చేవని... దీంతో రైతులు సకాలంలో ఎరువులు కొనుగోలు చేసేవారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుబంధును కూడా ఎగ్గొట్టిందని విమర్శించారు. వానాకాలం, యాసంగి పంటలకు గాను ప్రభుత్వం రైతులకు రూ.7,500 చొప్పున రెండుసార్లు మొత్తం రూ.15 వేలు బాకీ పడిందన్నారు. దీనిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రెండే రెండు ఉంటాయని... ఒకటి ఒట్లు... రెండు తిట్లు అని హరీశ్ రావు ఎద్దేవా చేశారు.

## 'మెఘా' కాంట్రాక్టు రద్దు.. సర్కారుకు రూ.2 వేల కోట్ల ఆదా

- మొదటి పేజి తరువాయి

అవసరాలకు నీటిని వినియోగించుకోవాలని భావించింది. గత ప్రభుత్వం చేసిన ఈ డొంక తిరుగుడు నిర్ణయం వల్ల రెండు వేల కోట్ల రూపాయలు అదనంగా ఖర్చవుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం గోదావరి ఫేజ్ 2 ను పొడిగించి మల్లన్నసాగర్ నుంచి నీటిని నేరుగా ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ లకు నీటిని మళ్లించాలని భావిస్తోంది. హైదరాబాద్ కు 10 టీఎంసీల తాగు నీటిని సరఫరా చేయ టంతో పాటు జంట జలాశయాలకు 5 టీఎంసీల నీటిని అందించేలా మల్లన్న సాగర్ నుంచి బహుళ ప్రయోజనాలుం డేలా 15 టీఎంసీల నీటిని పంపింగ్ చేసే ప్రాజెక్టు చేపట్టాలని ఇటీవలే రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. త్వరలోనే ఈ పనులకు టెండర్లు పిలవాలని హైదరాబాద్ వాటర్ బోర్డ్ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

పాత టెండర్ల ప్రకారం ఎల్లంపల్లి నుంచి వచ్చే గోదావరి నీళ్లను మల్లన్నసాగర్ నుంచి కొండపోచమ్మ సాగర్, అక్కడి నుంచి లిఫ్ట్ చేసి కేశవాపురం చెర్వు నింపుతారు. కేశవాపురం చెర్వును 5 టీఎంసీల నీటిని నిల్వ చేసే రిజర్వాయర్ గా నిర్మిస్తారు. అక్కడి నుంచి ఘన్‌పూర్ మీదుగా హైదరాబాద్ కు 10 టీఎంసీల తాగునీటి అవసరాలకు సరఫరా చేయాల్సి ఉంది. ఆరేండ్లయినా ఈ పనులు ప్రారంభం కాలేదు. భూసేకరణ చిక్కులతో పాటు అనాలోచితమైన అలైన్మెంట్ కారణంగా పనులు ముందుకు సాగలేదు.

గత ప్రభుత్వం అటవీ భూములు, రక్షణ శాఖ భూముల నుంచి ప్రాజెక్టును డిజైన్ చేయటం, ఎంచుకున్న పైపులైన్ రూట్ సరిగ్గా లేకపోవటంతో పనులు ముందుకు సాగలేదు. గత ప్రభుత్వం హయంలో ఈ టెండర్లను దక్కించుకున్న మెఘా కంపెనీ ఈ పనులు చేపట్టకుండా వదిలేసింది. 2017 నాటి ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం పనులు

చేపట్టలేమని, 2024 ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం అంచనాలను సవరించాలని మెఘా కంపెనీ ఇటీవలే ప్రభుత్వానికి లేఖ రాసింది. రేట్ల పెంపును తిరస్కరించటంతో పాటు ఇప్పటివరకు పనులు చేపట్టని కారణంగా మెఘా కంపెనీకి కేటాయించిన టెండర్లను రద్దు చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

## మేఘా కంపెనీ పాపంలో మీ వాటా ఎంత కేటీఆర్:ఎంపీ వంశీ గడ్డం

- మొదటి పేజి తరువాయి

పెంచిన పాపంలో తన ఇంటికి ఎన్ని మూటలు చేరాయో కూడా కేటీఆర్ లెక్క చెబితే ప్రజలకు వాస్తవాలు తెలిసేవి" అని సెటైరికల్ గా స్పందించారు. మేఘా కంపెనీని బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేయడాన్ని స్వాగతిస్తున్నాం. ఆయన తండ్రి సీఎంగా, ఆయన మంత్రిగా ఉన్న ప్రభుత్వంలోనే మేఘా కంపెనీకి సుంకిశాల ప్రాజెక్టును కట్టబెట్టిన విషయం కేటీఆర్ గుర్తుచేసి ఉంటే బాగుండేది.పదేండ్లలో మేఘా కంపెనీ నిర్వాకాలు ఎన్నో బయటపడినా, మీడియా కథనాలు వచ్చినా ఎందుకు బ్లాక్ లిస్ట్ చేయలేదని ప్రశ్నించారు. మేఘా కంపెనీని కాపాడినందుకు, ఇంకెన్ని కాంట్రాక్టులు ఇచ్చినందుకు ఎంత ముట్టిందో వివరాలతో మరో ప్రెస్ మీట్ పెట్టాలన్నారు. 11 నెలల ప్రభుత్వం మీద మీరు చేస్తున్న ఆరోపణలు పదేండ్లలో మీ దోపిడీ లెక్కల అనుభవాన్ని బయటపెడుతున్నట్లుగానే ప్రజలకు అర్థమవుతోందన్నారు. వాస్తవాలు రాస్తున్నందుకు ఇదే పత్రికను గతంలో బ్యాన్ చేసినట్లు తానే ప్రకటించిన విషయాన్ని కేటీఆర్ అలవాటుగా మరిచిపోయారన్నారు ఎంపీ గడ్డం వంశీ కృష్ణ.

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

- మొదటి పేజి తరువాయి

భవన్ చేరుకున్నారు. కులగణనకు సంబంధించి వివిధ అంశాలను గవర్నర్‌కు సీఎం వివరించారు.కులగణనతో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందని గవర్నర్‌కు తెలిపారు. ఈ సమగ్ర సర్వేను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అదే సమయంలో తన సోదరుడి కుమార్తె వివాహానికి కూడా గవర్నర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. గవర్నర్‌ను కలిసిన వారిలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎంపీలు బలరాం నాయక్, కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.







# కుటుంబ సర్వేలో జాగ్రత్తలు వహించాలి..

- ఎన్యుమరేటర్‌లకి మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచనలు..
- రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఉన్నా..! ఒకచోట మాత్రమే కుటుంబ వవరాలు నమోదు చేయాలి..
- అవసరమైన చోట అదనపు సర్వే సిబ్బందిని సమకూర్చుకోవాలని నోడల్ అధికారులకి ఆదేశం..
- సర్వేలో భాగంగా రాంపల్లి,గోదుమకుంట, శామీర్ పేట్ గ్రామాలను సందర్శించిన కలెక్టర్ గౌతమ్..
- కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (లోకల్‌బాడీస్) రాధికా గుప్తా ఉన్నారు..







**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 6:** రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) పూర్తయ్యేనాటికి ఖచ్చితమైన కుటుంబాల సంఖ్య రావాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం అన్నారు..మేడ్చల్ జిల్లా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా బుధవారం కీసర మండలంలోని రాంపల్లి దాయర, గోధుమకుంట, శామీర్‌పేట్, అంతాయిపల్లిలో నిర్వహిస్తున్న సర్వేను జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తాతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం సందర్శించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే పూర్తయ్యేనాటికి ఖచ్చితమైన కుటుంబాల సంఖ్య రావాలని ఎంపిడిఓ లకు సూచించారు.. ఇక్కడ ఇళ్లు ఉండి, ఇతర జిల్లాలలో నివాసముంటున్న వారు స్వచ్ఛంధంగా ఎక్కడైన ఒక చోట మాత్రమే వారి వివరాలు నమోదు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్యుమరేటర్లకు అవసరమైనచోట అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని నోడల్ అధికారులకు సూచించారు. సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను భద్రపరిచేందుకు అవసరమైన ఫైల్ ఫోల్డర్లను, బ్యాగులను ఎన్యుమరేటర్లకు అందించాలను సూచించారు.. కలెక్టర్ ఇంటింటికి అతికించిన స్టిక్కర్లను పరిశీలించి, సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను పరిశీలించి ఏ విధంగా నమోదు చేస్తున్నారు, కుటుంబ సభ్యులను ఏమేమి ప్రశ్నలు అడుగుతున్నారని ఆరా తీశారు.. ఒక్కో సర్వే సిబ్బందికి ఎన్ని ఇండ్లు కేటాయించారని ఎన్యుమరేటర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సర్వేలో తదుపరి వివరాలను సేకరించేటప్పుడు కుటుంబ యజమానులు వారి వారి ఆధార్, ఓటర్, అవసరమైన కార్డులను ఎన్యుమరేటర్‌కు చూపించేలా తెలపాలన్నారు. సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు హాజరవుతున్నారా..?


లేదా అంటూ ఎంపిడిఓ గిన్యా నాయక్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.. ఈ సర్వేలో ఇంటి యజమానుల వివరాలను కలెక్టర్ నేరుగా అడిగి తెలుసుకొని, స్టిక్కర్ అతికించారు. ఈ పర్యటనలో జిల్లా ఎస్సీ డెవలప్ మెంట్ ఆఫీసర్ వినోద్ కుమార్, కీసర ఎంపిడిఓ గిన్యా నాయక్, నోడల్ ఆఫీసర్ సుకీర్తి, తహసీల్దారు అశోక్ కుమార్, శామీర్ పేట్ తహాసీల్దార్ యాదగిరిరెడ్డి, తూంకుంట మున్సిపల్ కమీషనర్ వెంకట గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేతో అన్ని విధాలా లబ్ధి: మంత్రి కొండా సురేఖ



హైదరాబాద్ పెన్ పవర్: రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేతో ప్రజలందరికి అన్ని విధాలా లబ్ధి చేకూరుతుందని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ సర్వేతో రాష్ట్ర ప్రజల ఆర్థిక స్థితిగతుల అంచనా వేయడం జరుగుతుంది.. బీసీ కుల గణనతో కులాల వారీగా రాజకీయ అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. సమగ్ర సర్వే సేకరించిన సమాచారం గుప్తంగా ఉంచబడుతుందన్నారు. బీసీ, ఎస్సీ, ఎష్టీల, మైనార్టీలకు సామాజిక, ఆర్థిక న్యాయం జరగడం కోసమే ఈ సమగ్ర సర్వే అన్నారు మంత్రి కొండా సురేఖ. 1831లో బ్రిటీష్ కాలంలో జరిగిన కుల గణన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహిస్తుందన్నారు. రాహుల్ గాంధీ ఛాలెంజ్ గా తీసుకుని కులగణన చేపట్టాలని సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించాలన్నారు.. రాష్ట్రంలో పథకాలు దేశానికే ఆదర్శం అన్నారు.

## ఖమ్మం కలెక్టర్ వింత వార్నింగ్ : అలా చేస్తే.. ఖాళీ జాగాలో గవర్నమెంట్ ల్యాండ్ బోర్డ్ పెడతాం




హైదరాబాద్ పెన్ పవర్:పర్యావరణాన్ని పాడుచేసి, ప్రజారోగ్యంతో ఆటలాడుతున్న వారికి ఖమ్మం జిల్లా కలెక్టర్ మజమ్మిల్ ఖాన్ వార్నింగ్ ఇచ్చారు. సామాన్య ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి ఖమ్మం జిల్లా కలెక్టర్ కాలినడకన కొన్ని ఇళ్లకు వెళ్లారు. చాలామంది ఖాళీ ప్లాట్లల్లో పేరుకపోయిన చెత్తవల్ల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. దాంతో జిల్లావ్యాప్తంగా ఖాళీ ప్లాట్ల యజమానులకు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వార్నింగ్ ఇచ్చారు. ప్రజారోగ్యంతో ఆటలాడకూడదని ఆయన ప్లాట్ల ఓనర్లను హెచ్చరించారు.ఖాళీ ప్లాట్లను శుభ్రంగా ఉంచుకోకపోతే.. ప్రభుత్వ స్థలం అంటూ బోర్డులు పెట్టాలని అధికారులకు ఆదేశాలు పంపారు. ఖాళీ ప్లాట్లను శుభ్రం చేయకుండా పక్కవారికి ఇబ్బంది కలిగిస్తే ఆ ప్లాట్లను ప్రభుత్వ ప్లాట్లుగా పరిగణిస్తామని హెచ్చరించారు. ప్రతి రోజు ఖాళీ ప్లాట్లల్లో పేరుకుపోతున్న చెత్త వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రజారోగ్యానికి హాని కలిగించే వాటిపై చర్యలు ఉంటాయన్నారు జిల్లా బాస్. అపరిశుభ్రంగా ఉంచే ప్లాట్లల్లో ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టాలని సూచించారు. కలెక్టర్ హెచ్చరికతో ప్రజల్లో హర్షం వ్యక్తం అయ్యింది.

# తానే సీఎం అయితాననే ఆశతో.. పార్టీని పతనం చేసిన ఘనుడు



హైదరాబాద్ పెన్ పవర్: పార్లమెంట్ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీ ఓటమికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌కారకుడు అయ్యాడని, కేటీఆర్ ఫెయిల్యూర్ లీడర్అని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి విమర్శించారు. తానే సీఎం అవుతాననే ఆశతో పార్టీని లీడ్‌చేసి, పార్టీని పతనం చేసిన ఘనుడు కేటీఆర్ అని అన్నారు. ఇవాళ మంచిర్యాల జిల్లా మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో స్థానికులతో కలిసి ఎమ్మెల్యే వివేక్ మార్నింగ్‌వాక్‌చేశారు. వార్డుల్లో తిరుగుతూ స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులకు ఫోన్‌లో ఆదేశించి సమస్యలను అప్పటికప్పుడు పరిష్కరించారు. మందమర్రిలో లెదర్‌పార్కు భూములు ఆక్రమణకు గురవుతున్నట్లుగా స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు లెదర్‌పార్క్‌భూమి మీదుగా సోలార్ ఫ్లాంట్‌కు వెళ్లేందుకు తీసిన రోడ్డును ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ విషయాన్ని అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాకా వెంకటస్వామి సెంట్రల్‌మినిస్టర్‌గా ఉన్నప్పుడు లీడ్ క్యాప్ ద్వారా ఇక్కడ లెదర్‌పార్కు ఏర్పాటుకు చొరవ తీసుకున్నట్లుగా ఆయన గుర్తు చేశారు. ‘ రాష్ట్రంలో లీడ్‌క్యాప్‌కు విలువైన భూములు ఉన్నాయి. అసంపూర్తిగా ఉన్న లెదర్‌పార్కు పునరుద్ధరణకు సీఎంతో మాట్లాడాను. కులగణన తర్వాత దీనిపై సీఎంతో మరోసారి చర్చిస్తా. లెదర్‌పార్క్‌పునరుద్ధరణకు కృషి చేస్త. ఇప్పటికే రూ. 10 లక్షలతో లెదర్ పార్క్ భవనం కంప్లీట్‌చేశాం. మరో రూ. 20 లక్షలను డీఎంఎఫ్‌టీ ఫండ్స్‌నుంచి కేటాయిస్తున్న. లెదర్ పార్క్ భూమి లో సింగరేణి సోలార్ ప్లాంట్ కు భూమిని కేటాయించిన అంశంపై సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి లెదర్ పార్క్ స్థలానికి నష్టం కలగకుండా చూస్తా. కార్పొరేషన్ల పేరుతో గత బీఆర్ఎస్ సర్కార్ ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపింది. కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు, మిషన్ భగీరథ పేరుతో రూ. 40 వేల కోట్లను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడింది. అవినీతి సొమ్మును కక్కించాలని సీఎంను కోరుతున్న. పదేళ్లు బీఆర్ఎస్ లీడర్లు అవినీతితో వేలకోట్లు దండుకున్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోని కేటీఆర్ కేవలం అబద్ధాలు చెప్పుకోవడానికి పరిమితమయ్యాడు. మూసీ ప్రాజెక్టుకు రూ. 1500 కోట్లను ప్రభుత్వం నిర్ణయిస్తే.. కేటీఆర్ లక్ష కోట్లు అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నాడు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిరుద్యోగ భృతి, ఇస్తామని మాట తప్పారు. పదేళ్లు అధికారంలో ఉండి ఎందుకు చేయలేదో కేటీఆర్ ఆత్మ విమర్శ చేసుకోవాలి’ అని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు.

# జాబ్ ఇస్తే జీతం తీసుకోకుండా పని చేస్తా.. ఎందుకంటే ?




హైదరాబాద్ పెన్ పవర్:అవును మీరు చదివింది.. నిజమే. ఉద్యోగం ఇస్తే, సాలరీ తీసుకోకుండా పని చేస్తా అని ఓ స్టూడెంట్ పెట్టిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. హైయిర్ ఎడ్యుకేషన్ కోసం యూకె వెళ్లిన శ్వేతా కోతండన్ యూనివర్శిటీ ఆఫ్ లీసెస్టర్ లో %మీాఎ% మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తిచేసింది. యువతి 2021లో బ్రిటన్ వెళ్లింది. 2022లో ఆమె గ్రాడ్యుయేషన్ అయిపోయింది. మరో మూడు నెలల్లో శ్వేత స్టూడెంట్ వీసా టైం అయిపోతుంది. శ్వేతా కోతండన్ వీసా స్పాన్సర్ చేసే కంపెనీలో డిజైన్ ఇంజనీర్ జాబ్ కోసం వెతుకుతుంది. ఇప్పటి వరకు ఆమెకు 300 జాబ్స్ కు అప్లై చేసుకున్నప్పటికీ.. అందులో ఒక్క కంపెనీ కూడా వీసా ఇవ్వడానికి ముందుకు రాలేదంట. దీంతో శ్వేతా కోతండన్ లింక్డ్ఇన్‌లో ఓ పోస్ట్ పెట్టింది. ఆ పోస్ట్ ఇప్పుడు వైరల్ గా మారింది. ఆమెకు వీసా ఇచ్చే కంపెనీలో ఫ్రీగా పని చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఓ ట్వీట్ చేసింది. అది చదివిన వారిలో ఎవరైనా ఇంటర్నేషన్ స్టూడెంట్స్ ఉండే.. దాన్ని షేర్ చేయమని క్యాప్షన్ లో రాసింది. దీంతో ఆ పోస్ట్ ఎక్స్ లో తెగ వైరల్ అయ్యింది.

ఇండియన్ స్టూడెంట్ బ్రిటన్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. ఆమె అక్కడ ఎంప్లాయ్ వీసా తీసుకొని అక్కడే స్థిరపడాలని అనుకుంటోంది. అయితే ఆ యుతికి జాబ్ మాత్రం దొరకడం లేదు. ఆమెకు వీసాతోపాటు జాబ్ ఇస్తే నెల రోజులపాటు సాలరీ లేకుండా పని చేస్తానని అంటోంది. అలాగే వారంలో 7 రోజులు, రోజుకు 12 గంటలు పని చేయడానికి శ్వేత రెడీగా ఉందని చెప్పుకొచ్చింది. శ్వేత పోస్ట్ కు నెటిజన్ల నుంచి భారీగా రియాక్షన్ వచ్చింది. వారికి తొచిన సలహాలు ఇచ్చారు కొందరు. మరికొందరు ఇంటర్నెట్ యూజర్లు ఆ పోస్ట్ షేర్ చేశారు. లాంగ్ టైం ఫ్యూచర్ కోసం ఆమె యూకేలోనే ఉండాలని అనుకుంటుంది. విదేశాల్లో చదివితే మంచి ఉద్యోగం, గొప్ప ఫ్యూచర్ ఉంటుందని ఆశపడే స్టూడెంట్స్ ను ఈ పోస్ట్ నిరాశపరుస్తోంది. చాలామంది ఇండియన్ స్టూడెంట్స్ విదేశాల్లో చదువుకోవడానికి వెళు న్నారు. హైయిర్ ఎడ్యుకేషన్ కోసం యూఎస్, యూకే, ఆస్ట్రేలియా వెళ్లి అక్కడే సెట్టిల్ అవ్వాలని కలలు కంటున్నారు. కానీ.. టెక్నాలజీలో ఏఐ రాక, అంతకు ముందు కోవిడ్ కారణంగా ఫారిన్ కంట్రీస్ లో జాబ్ మార్కెటింగ్ పడిపోయింది.

# కలెక్టరేట్ లో కాటమయ్య కిట్లు పంపిణీ

## పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, దామోదర రాజనర్సింహ

హైదరాబాద్ పెన్ పవర్: ంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో ఉమ్మడి మెదక్ జిల్లా ఇంఛార్జి మంత్రి కొండా సురేఖ, మంత్రి దామోదర రాజనర్సింహ, టిజిఐఐసి ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సెట్విన్ ఛైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి కల్లుగీత కార్మికులకు కాటమయ్య కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి బిసిలు, కులవృత్తుల సంక్షేమం పట్ల ఎంతో చిత్తశుద్ధి వున్నదని అన్నారు. గతంలో కల్లుగీత కార్మికులు చెట్లు ఎక్కేటప్పుడు అనేక ప్రమాదాలకు గురయ్యేవారని, దీంతో వారి కుటుంబాలు అనేక ఇబ్బందులకు గురయ్యేవని మంత్రి పేర్కొన్నారు. కాటమయ్య కిట్లతో గౌడన్నలు ఇక నుంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ వృత్తులు సంతోషంగా కొనసాగించుకోవచ్చని మంత్రి తెలిపారు. కల్లుగీత కార్మికులకు ఎలాంటి సమస్యలున్నా సీఎం రేవంత్ రెడ్డిగారు పరిష్కరిస్తారని మంత్రి సురేఖ హామీ ఇచ్చారు. గౌడన్నలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అవసరమైన అన్ని సహాయ,సహకారాలను అందిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రకాల అసమానతలను తొలగించడమే లక్ష్యంగా చేపట్టి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా మంత్ర సురేఖ పిలుపునిచ్చారు.

# అమెరికా ఉపాధ్యక్షుడు తెలుగింటి అల్లుడే : ఉషా చిలుకూరిది కృష్ణా జిల్లా ఉయ్యూరు



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా 47 వ ప్రెసిడెంట్ గా డొనాల్డ్ ట్రంప్ పేరు ప్రపంచ వ్యాప్తంగా మారుమోగుతోంది. ఈసారి తెలుగు మూలాలున్న వ్యక్తి భర్త ఉపాధ్యక్షుడు అవుతున్నారు. ఆయనే జేడీ వ్యాన్స్. ఆయన భార్య ఉషా చిలుకూరి భారత సంతతికి చెందిన మహిళ. ఆమె తల్లిదండ్రులు భారత్ నుంచి వెళ్లి అమెరికాలో స్థిరపడ్డారు. కాలిఫోర్నియాలోని శాండియాగో ప్రాంతంలో ఉషా చిలుకూరి పుట్టిపెరిగారు. యేల్ విశ్వవిద్యాలయంలో లా అండ్ టెక్ జర్నల్ కు మేనేజింగ్ ఎడిటర్ గా, యేల్ లా జర్నల్ కు ఎగ్జిక్యూటివ్ డెవలప్ మెంట్ ఎడిటర్ గా చేశారు. యేల్ విశ్వవిద్యాలయంలోనే ఉషా, జేడీ వాన్స్ తొలిసారి కలుసుకున్నారు. 2014లో వారి వివాహం జరిగింది. హిందూ సంప్రదాయ పద్ధతిలో వారిద్దరూ పెళ్లి చేసుకున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు.

అమెరికా మీడియాను ఎదిరించి మరీ..వాన్స్ మెరైన్ విభాగంలో అమెరికాకు సేవలందించారు. ఒహాయో స్టేట్ యూనివర్సిటీ, యేల్ లా విశ్వవిద్యాలయం నుంచి పట్టా అందుకున్నారు. సాంకేతికత, ఆర్థిక రంగాల్లో ఆయన విజయవంతమైన వ్యాపారవేత్తగా గుర్తింపు పొందాడు. వాన్స్ 2022లో అమెరికా సెనేట్ కు తొలిసారిగా ఎన్నికయ్యారు. ఒహాయో సెనేటర్ గా పోటీచేస్తున్న సమయంలో ఉషా చిలుకూరి ప్రచారంలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. భర్త విజయంలో ఉష కీలక పాత్ర పోషించారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ఎలాంటి అపోహలు వద్దు



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవంబర్ 6 నుండి 30 వరకు చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, ఈ సర్వే పై ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మరియు హైదరాబాద్ జిల్లా ఇన్ ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, మరియు కుల సర్వే ను బుధవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిప్యూటీ మేయర్ లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నేటి నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైందని తెలిపారు. సర్వే నిర్వహణకు 150 కోట్ల రూపాయలు రిలీజ్ చేస్తూ జీవో విడుదల చేశామని, ప్రభుత్వం సర్వే కి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి 30 వ తేదీ వరకు సర్వే జరుగుతుందని, ముందుగా ఎన్యుమరేటర్ బ్లాక్ గా గుర్తించిన మ్యాప్ ప్రకారంగా ఇళ్లను సర్వే చేసి స్టికర్ వేసి ఇంటి యజమానులకు సమగ్ర కుటుంబ సర్వే పై సమాచారం ఇచ్చి, 9వ తేదీ నుండి ఇంటింటి కుటుంబ సమగ్ర వివరాలు సేకరించడం జరుగుతుందని తెలిపారు. సర్వే పై ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని పేర్కొన్నారు.

తెలంగాణ వ్యాప్తంగా ఒక కోటి 17 లక్షల 44 వేల ఇండ్లు సర్వే చేయడానికి 88 వేల ఎన్యూమరేటర్లను నియమించడం జరిగిందని తెలిపారు. ఒక్కో ఎన్యూమరేటర్ కు 150 ఇండ్లు కేటాయించారని, కుటుంబానికి సంబంధించిన అన్ని రకాల సమాచారం తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దని, ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ స్థితిగతులు తెలుసుకునే ప్రయత్నమే ఈ సర్వే అన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న సమాచారంతో భవిష్యత్ లో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ సర్వే తో ఎవరికీ అన్యాయం జరగదని, ఇబ్బందులు కలగవని, ఈ సర్వే భవిష్యత్తులో అందరికీ న్యాయం జరిగే విధంగా దోహదపడుతుందన్నారు. ఈ సర్వే తో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచి కాబోతుందన్నారు. సుహృద్భావ వాతావరణంలో సర్వే జరగాలని, అందుకు తెలంగాణ యావత్ సమాజం, స్వచ్ఛంద సంస్థలు, అన్ని కుల సంఘాలు, ప్రతి పక్ష నాయకులు సహృదయంతో భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. ప్రజలను భ్రమ పెట్టి, భయపెట్టే విధంగా ప్రవర్తించకూడదని, అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలని ప్రతిపక్షాలకు మంత్రి విజ్ఞప్తి చేసారు. సర్వేకు ఆటంకాలు కల్పిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాల వారు సహకరించాలని కోరారు. సమాచార సేకరణ అధికారికి పూర్తిగా సహకరించి సమగ్ర సమాచారాన్ని అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గ్రేటర్ హైదరాబాద్ లోని 29,58,277 ఇండ్ల సర్వేకు 20,920 మంది ఎన్యూమరేటర్లను, 1728 మంది సూపర్ వైజర్లను నియమించినట్లు తెలిపారు. సర్వే సమయంలో ఎన్యూమరేటర్లు ప్రజల అనుమానాలను నివృత్తి చేయాలని సూచించారు. హైదరాబాద్ జంటనగరాల ప్రజలందరూ పూర్తి సమాచారాన్ని ఇవ్వాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నేటి నుంచి 30 వ తేదీ వరకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతుందని, ప్రజలందరూ సర్వేకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన ఇంటింటికి వెళ్లి ఓపికగా సమాచారాన్ని సేకరించాలని సూచించారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్స్, ఎన్.జి.ఓ లు, ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు సర్వేకు సహకారం అందించాలని కోరారు.

అనంతరం ఎన్యూమరేటర్లకు సర్వేకు సంబంధించిన (పెన్ను, ప్యాడ్, పెన్సిల్, షార్పునర్, సీడీ రైటర్ తో పాటుగా ఎన్యుమరేటర్ మార్గదర్శి బుక్ లెట్) సామాగ్రి కిట్ లను మంత్రి, మేయర్, డిప్యూటీ మేయర్, కలెక్టర్, జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, అడిషనల్ కమిషనర్లు ఎన్యుమరేటర్లకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ కమిషనర్లు శివకుమార్ నాయుడు, స్నేహ శబరీష్, అలివేలు మంగతాయారు, చంద్రకాంత్ రెడ్డి, జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంతి,జోనల్ ఫైనాన్స్ అడ్వైజర్ శరత్ చంద్ర, డిప్యూటీ కమిషనర్ రజినీ కాంత్, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మామునూరు ఎయిర్ పోర్టు పై మంత్రి కోమటిరెడ్డి సమీక్ష



**హైదరాబాద్ పెన్ పవర్:** మామునూర్ ఎయిర్ పోర్ట్ పై ఉన్నతాధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రివ్యూ జరిపారు. సచివాలయంలోని మంత్రి ఛాంబర్ లో సమావేశం జరిగింది. స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎవియేషన్ డైరెక్టర్ భారత్ రెడ్డి, ఆర్ ఌ బీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, స్పెషల్ సెక్రెటరీ శ్రీమతి దాసరి హరిచందన, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

మంత్రి మాట్లాడుతూ తాత్కాలిక ఏర్పట్లకన్న భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులు చేయాలని అధికారులకు సూచించారు. త్వరితగతిన భూసేకరణ పూర్తిచేసి మూడేండ్లలో ఎయిర్ పోర్ట్ పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి. ప్రతీ పదిహేను రోజులకోసారి పనుల పురోగతిపై రివ్యూ చేస్తానని అన్నారు. గత ప్రభుత్వంలాగా హామీలతో కాలం వెల్లబుచ్చితే అర్థం లేదు. విమానాశ్రయం నిర్మించి వదిలేయకుండా విమానాల రాకపోకలపై దృష్టిపెట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీ ఉన్నతాధికారులకు సూచించారు. వరంగల్ ఎయిర్ పోర్ట్ ను ఉడాన్ స్కీంతో అనుసంధానం చేసి ఇతర పెద్ద పట్టణాలతో రాకపోకలకు అనువుగా మార్చాలని సూచించారు. యునెస్కో సైట్ రామప్ప, భద్రకాళీ, వెయ్యిస్తంభాల దేవాలయం ఇతర కాకతీయ కట్టడాలతో పాటు టెక్స్ టైల్ పార్క్ అవసరాలు, భవిష్యత్ పరిశ్రమలకు అనుగుణంగా ఎయిర్ పోర్ట్ ను తీర్చిదిద్దాలని సూచించారు. × స్థానిక నాయకులు, అధికారులతో కలిసి స్వయంగా మామునూర్ వచ్చి ఎయిర్ పోర్ట్ స్థితిగతులపై పరిశీలిస్తాన్ననారు.

## జీహెచ్ఎంసి కార్యాలయంలో మేయర్ ఆకస్మిక తనిఖీలు

**హైదరాబాద్ పెన్ పవర్:** జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం లో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి బుధవారం నాడు ఆకస్మిక తనిఖీలు జరిపా రు. సమయానికి ఉద్యోగులు హాజరు కాకపోవడంపై మేయర్ సీరియస్ అయ్యారు. పలు శాఖల అధికారులు కార్యాలయానికి రాకపోవడంపై అసహనం వ్యక్తం చేసారు. చ అధికారుల అటెండెన్స్ పై ఆరా తీసారు. గైర్హాజరుపై రిపోర్ట్ ఇవ్వాలని అడిషనల్ కమిషనర్ నళినీ పద్మావతికి ఆదేశాలిచ్చారు. ప్రజావాణిలో అత్యధిక ఫిర్యాదులు టౌన్ ప్లానింగ్ పై రావడంపై మేయర్ మండిపడ్డారు.

## సింగనమల పోలీస్ స్టేషన్ వద్ద తీవ్ర ఉద్రిక్తత

**హైదరాబాద్ పెన్ పవర్: సింగనమల** మండల పరిధిలోని నీదన వాడ గ్రామం తోటలలో మంగళవారం రాత్రి అనుమానస్పదంగా తిరుగుతున్న గోపరాజు పల్లి గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులను నీదన వాడ గ్రామ రైతులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. బుధవారం ఉదయం సింగనమల పోలీస్ స్టేషన్కు రెండు గ్రామాల ప్రజలు చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి .

## కంసన్ హైజెన్ కేర్ పరిశ్రమలో షార్ట్ సర్క్యూట్. పరిశ్రమ దగ్ధం

**హైదరాబాద్ పెన్ పవర్:** రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలోని కంసన్ హైజెనిక్ పరిశ్రమలో అర్ధరాత్రి ఒకసారిగా మంటలు చెలరేగాయి. పరిశ్రమలో నూతనంగా ఏర్పాటు చేసిన ఒక షెడ్డులో భారీ మంటలు ఎగిసిపడుతూ అందరూ చూస్తుండగానే క్షణాల్లో పూర్తిగా నేల మట్టం అయిపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు తెలపడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమై ఉంటుందని భావిస్తున్నారు.సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించారు. ఐదు ఫైర్ ఇంజన్ లతో మంటలను అదుపు చేసారు. ఘటనలో పరిశ్రమ పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యింది.

## కాలువలో బైక్ పడి ఇద్దరు మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** నర్సాపూర్ లో విషాదం నెలకొంది. నర్సాపూర్ చెరువు కాలువలో బైకు అదుపుతప్పి పడిన ఘటనలో ఇద్దరు మృతి చెందారు. మృతులు కాగజ్ మద్దూర్ గ్రామానికి చెందిన రాములు(34), నర్సింలు (30)గా గుర్తించారు.

## డొనాల్డ్ ట్రంప్ నికర ఆస్తి విలువ ఎంతో తెలుసా?

- ఒక్క నెలలోనే రెట్టింపు అయిన ట్రంప్ సంపద
- 3.9 బిలియన్ డాలర్ల నుంచి 8 బిలియన్ డాలర్లకు పెరుగుదల
- ట్రంప్ మీడియా గ్రూప్ షేర్లు వృద్ధి చెందడంతో సంపద వృద్ధి
- నెల వ్యవధిలో ఏకంగా నాలుగు రెట్లు పెరిగిన షేర్ల విలువ



**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికా అధ్యక్ష ఎన్నికలు-2024లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విజయ దుందుభి మోగించిన విషయం తెలిసిందే. ట్రంప్... డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్‌పై చిరస్మరణీయ విజయాన్ని అందుకున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ నికర ఆస్తి విలువ ఎంతనేది చర్చనీయాంశంగా మారింది. గత నెల అక్టోబర్ ఆరంభంలో సుమారు 4 బిలియన్ డాలర్లుగా ఉన్న ఆయన సంపద విలువ ప్రస్తుతం రెట్టింపు అయింది. నెల వ్యవధిలోనే 8 బిలియన్ డాలర్లకు వృద్ధి చెందింది. భారతీయ కరెన్సీలో ఈ విలువ సుమారు రూ.67 వేల కోట్లుగా ఉంది. ట్రంప్‌కు చెందిన మీడియా సంస్థ 'ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ కార్ప్' షేర్లు భారీగా లాభపడడమే సంపద పెరుగుదలకు కలిసొచ్చింది. దీంతో సెప్టెంబర్ చివరిలో 3.9 బిలియన్ డాలర్లుగా ఉన్న ట్రంప్ ఆస్తి విలువ ప్రస్తుతం 8 బిలియన్ డాలర్లకు చేరుకుంది.ఐదు వారాల క్రితం 12.15 డాలర్లుగా ఉన్న ట్రంప్ మీడియా షేర్ విలువ ఏకంగా నాలుగు రెట్లు పెరిగింది. కంపెనీలో తనకు ఉన్న సుమారు 57 శాతం వాటాను విక్రయించబోనని ప్రకటించడంతో ట్రంప్ మీడియా షేర్లు లాభాల బాటలో పయనిస్తున్నాయి. దీంతో మే, మార్చి నెలల నాటి గరిష్ఠ స్థాయికి షేర్ల విలువ పెరిగింది. అయితే ట్రంప్ మీడియా షేర్లు కంపెనీ పనితీరు ఆధారంగా పెరగలేదని, ఎన్నికల్లో ట్రంప్ గెలవడంతో పెరిగాయని అసోసియేటెడ్ ప్రెస్ పేర్కొంది.ఇక డొనాల్డ్ ట్రంప్‌కు క్రిప్టోకరెన్సీలతో పాటు ఇతర డిజిటల్ అసెట్స్ రూపంలో ఆస్తులు ఉన్నాయి. అయితే ట్రంప్ టవర్‌తో పలు ఇతర ఆస్తులు తాకట్టులో ఉన్నాయని, చట్టపరమైన తీర్పులకు సంబంధించిన కొత్త అప్పులు కూడా ఉన్నాయని ఎన్నికల సందర్భంగా ట్రంప్ ప్రకటించారు.

# ఇంటింటి సర్వేకు సర్వం సిద్ధం



**హైదరాబాద్ పెన్ పవర్:** సమగ్ర కుటుంబ సర్వేకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం ప్రారంభమయిన సర్వేలో ప్రతి కుటుంబం వివరాలను సేకరించనున్నారు. సర్వే కోసం 1,979 మంది ఎన్యుమరేటర్లు, 180 మంది సూపర్‌వైజర్లను నియమించారు. ఒక్కో ఎన్యుమరేటర్ 150 నుంచి 175 ఇళ్లను సర్వే చేయాల్సి ఉంటుంది. సూపర్‌వైజర్లు సైతం దాదాపు 10 శాతం కుటుంబాలను ర్యాండమ్‌గా తనఖీ చేసి.. సర్వే సవ్యంగా జరిగిందీ లేనిదీ పరిశీలిస్తారు. తమ పరిధిలోని ఎన్యుమరేట ర్లకు అవసరమైన సూచనలి వ్వడంతో పాటు ఎక్కడైనా ఏమైనా ఇబ్బందులు ఎదురైతే పరిష్కరిస్తారు.

**56 అంశాలు..75 ప్రశ్నలు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేలో 56 అంశాలతో పాటు 19 అనుబంధ ప్రశ్నలతో కలిపి మొత్తం 75 ప్రశ్నలతో సమాచారం సేకరించనున్నారు. సర్వే నిమిత్తం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను ఎన్యుమరేటర్లుగా నియమించడంతో విద్యార్థులకు ఉదయం పూట మాత్రమే తరగతులు కొనసాగనున్నాయి. మధ్యాహ్నభోజనం అనంతరం టీచర్లు సర్వేలో పాల్గొంటారు. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు యథావిధిగా నడుస్తాయి. జిల్లాలో 580 ప్రాథమిక పాఠశాలలు ఉండగా.. 1,117 మంది ఎస్జీటీ ఉపాధ్యాయులతో పాటు, హెచ్‌ఎంలు, సీఆర్పీలు, సమగ్రశిక్ష సిబ్బంది, ఇతర ఉద్యోగులు 355 మంది పనిచేస్తున్నారు. వీరిని గణకులుగా నియమించి సర్వేలో పాల్గొనాలని డీఈఓ పేర్కొన్నారు.

**గతంలో మాదిరిగా..**

సర్వేలో భాగంగా జిల్లావ్యాప్తం గా దాదాపు 10 లక్షల మందికి పైగా ప్రజల వివరాలను సేకరించనున్నారు. 2014లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో 2,20,673 నివాసాలు, 9,21,623 జనాభా ఉన్నట్లు లెక్క తేలింది. ప్రస్తుతం దాదాపు 2.5 లక్షల నివాసాలకు చేరి ఉంటాయని అంచనా. అందుకు అనుగుణంగా ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేశారు. అవసరం మేరకు అదనపు ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్ల సేవలను వినియోగించుకుంటారు.

**రంగంలోకి 1,979 మంది ఎన్యుమరేటర్లు**

**సర్వేలో ఎన్నో వివరాలు..**

సర్వేలో భాగంగా కుటుంబ యజమానితో పటు సభ్యులందరి వివరాలు.. యజమానితో వారికున్న సంబంధం.. సభ్యులందరి విద్యార్హతలు, ఉద్యోగం లేదా ఉపాధి వివరాలు, మాతృభాష, ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఏమైనా సంక్షేమ ఫలాల పొందారా.. అద్దె ఇల్లా..సొంతిల్లా.. ఉంటున్న ఇంటికి ఉచిత విద్యుత్ సదుపాయం పొందుతున్నారా? వంటి వివరాలు సైతం సేకరించనున్నారు. ఇక స్థిరాస్థిలో భాగంగా భూములు, ఇల్లు వంటి వివరాలతో పాటు చరాస్థి వివరాల్లో భాగంగా ద్విచక్ర వాహనాలతో పాటు కంప్యూటర్లు వాడుతుంటే ఆ వివరాలను సైతం సేకరిస్తారు.

# మెగా సంస్థను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలి

## కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు రద్దు చేయాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** కేసీఆర్ ప్రపంచంలోనే అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం కట్టారు. పాలమూరు,రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులు కేసీఆర్ హయాంలోనే ప్రారంభం అయ్యాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బుధవారం నాడు అయన తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడారు.మెగా ఇంజనీరింగ్ కంపెనీని రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఈస్ట్ ఇండియా కంపెనీ అన్నారు. మెగా కంపెనీ మాఫియా లాగా తయారు అయిందనిరేవంత్ రెడ్డి అన్నారు. మెగా మాఫియా అని జగ్గారెడ్డి అన్నారు. మేము ఎన్నడూ ఆ కంపెనీని వ్యక్తిగతంగా దూషించలేదు. సుంకిశాల నుండిహైదరాబాద్ నగరానికి నీళ్లు తీసుకురావడానికి కట్టిన ప్రాజెక్టు ఇన్ టెక్ వెల్ కుంగుబాటుకు గురి అయితే మేము మాట్లాడాం. కాళేశ్వరం పిల్లర్లు కుంగితే మీరు కమిషన్ వేశారు కదా. సుంకిశాల కాంట్రాక్టు సంస్థను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని విచారణ కమిటీ చెప్పినా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని అన్నారు.ఈస్ట్ ఇండియా కంపెనీ అని రేవంత్ రెడ్డి పిలిచిన కంపెనీని బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాం. రేవంత్ రెడ్డి ఈస్ట్ ఇండియా కంపెనీ,రాష్ట్ర మంత్రి పొంగులేటి రాఘవ కంపెనీ కలిసి 4,350 కోట్ల టెండర్లను దక్కించుకున్నాయి. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను రద్దు చేయాలి. అంతర్జాతీయ స్థాయిలో పని చేసిన కంపెనీలను తిరస్కరించి మెగా,రాఘవ కంపెనీలకు పనులు ఇచ్చారు. 4,350 కోట్లలో రేవంత్ రెడ్డికి ముట్టిన వాటా ఎంత...? రాహుల్ గాంధీకి ముట్టిన వాటా ఎంత...? కాళేశ్వరం నీళ్లను 5,560 కోట్లతో మూసీకి తీసుకువస్తామని ప్రభుత్వం అంటోంది. మేము అధికారంలో వున్నప్పుడు కొండ పోచమ్మ సాగర్ నుండి గోదావరి నీళ్లను 1100 కోట్లతో గండిపేటకు తేవాలని క్యాబినెట్ నిర్ణయం జరిగిందని అన్నారు.

కాళేశ్వరం నుండి గోదావరి నీళ్లను మూసీకి తీసుకువచ్చే ప్రాజెక్టును మెగా కంపెనీకి ఇవ్వడానికి రేవంత్ రెడ్డి సిద్ధం అయ్యారు. మేము అధికారంలోకి వచ్చాక అన్నింటిపై విచారణ చేస్తాము. ఇంజనీర్లు,అధికారులు జాగ్రత్తగా ఉండండి. ఈస్ట్ ఇండియా కంపెనీ ద్వారా రేవంత్ రెడ్డి మహారాష్ట్ర,ఢిల్లీకి మూటలు పంపారు. అధికారులు చేయకూడని సంతకాలు చేస్తే ఉద్యోగాలు పోతాయి. క్యాబినెట్ లో మంత్రిగా ఉన్న వ్యక్తి కుటుంబానికి వర్క్ వస్తుంది. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే దానిపై బీజేపీకి సోయి ఉందా . రేవంత్ రెడ్డి సహాయ మంత్రి బండి సంజయ్ ఎక్కడ వున్నారు. రేవంత్ రెడ్డి బామ్మర్ధికి అమృత్ టెండర్లు కట్టబెట్టారు. బిఆర్ఎస్ వాళ్ళపైనే ఈడీ,ఐటీ రైడ్స్ అవుతాయా...? పొంగులేటి ఇంటిపై ఈడీ రైడ్స్ అయితే ఇప్పటి వరకు ఎలాంటి నోట్ ఇవ్వలేదు. సుంకిశాల విషయంలో మెగా కంపెనీని బ్లాక్ లిస్ట్ లో పెట్టె వరకు మేము ఫైట్ చేస్తామమని అన్నారు.

**మెగా క్ర**

29?ష్ణా రెడ్డి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రేవంత్ రెడ్డి ముగ్గురు కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. వాళ్ళు,వీళ్ళు జైలుకు పోతారని పొంగులేటి ఎట్లా చెప్తారు. పొంగులేటి నువ్వు జైలుకు ఎప్పుడు వెళ్తావో తెలుసుకో. ఆర్.ఆర్.ట్యాక్స్ అన్న మోడీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. ఈడీ రైడ్స్ పై పొంగులేటి ఇప్పటి వరకు నోరు విప్పరు. అదానీతో రేవంత్ రెడ్డి అక్రమ సంబందాలు తెలుసు. రిపోర్టులను తారుమారు చేసే అవకాశం ఉంది. కాలేశ్వరం రిపేర్లు ఇప్పటికీ చేయడం లేదు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అదానీతో ఒప్పందం చేసుకుని ఈడీ రైడ్స్ పై ఎలాంటి చర్యలు లేకుండా చేసుకున్నారని ఆరోపించారు.

# పదెకరాలకే రైతు భరోసా..!




**హైదరాబాద్ పెన్ పవర్:**ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసాపై దృష్టి సారించింది. పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్న అన్నదాతలకు తీపి కబురు చెప్పింది. రైతు భరోసాకు పదెకరాల వరకు కటాఫ్ విధించాలని నిర్ణయించింది. ఈమేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉప సంఘం నివేదికను సమర్పించినట్టు తెలిసింది. నివేదికలోని కీలకమైన మార్గదర్శకాలపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది. గత బీఆర్ఎస్ సర్కారు ఐదేండ్లలో రైతు బంధు పేరిట దాదాపు రూ.20వేల కోట్లను వ్యవసాయేతర భూములకు ఇచ్చి ప్రజా సొమ్మును వృధా చేసిందని పెట్టుబడి సాయంలో 96శాతం రైతులకు మేలు చేసేందుకు సర్కారు సిద్ధమవుతున్నదని సీఎం రేవంత్రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పుడు గత సర్కార్ హయాంలో రాళ్లు, రప్పల భూములు, గుట్టలు, హైవేలు, రోడ్లు, వెంచర్లు, భూసేకరణ కింద పోయిన భూములకు వేల కోట్ల రూపాయలు రైతుభరోసా కింద వథాగా చెల్లించినట్లు తేల్చింది.

**వానాకాలం నుంచా? యాసంగి నుంచా?**

రైతులకు పంట పెట్టుబడి సాయం ఈ నెలాఖరు నుంచి పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. కానీ దాన్ని వానాకాలం నుంచి లెక్కగట్టి ఇస్తారా? లేక ఈ యాసంగి నుంచి రైతు భరోసా జమ చేస్తారా? అనే విషయంలో స్పష్టత లేదు. అయితే రైతు భరోసాకు నిధులను సర్దుబాటు చేయాలంటూ ఆర్థిక శాఖను సీఎం రేవంత్రెడ్డి ఇప్పటికే ఆదేశించినట్టు సమాచారం.ఎప్పటి మాదిరిగానే ఒక ఎకరా నుంచి మొదలుపెట్టాలనీ, డిసెంబర్ నెలాఖరు వరకైనా సరే రైతుల ఖాతాలకు నిధుల జమ ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. వాస్తవానికి దసరా తర్వాత నుంచే రైతు భరోసా పంపిణీ చేయాలని తొలుత ప్రభుత్వం భావించింది. కానీ, అప్పటికే రుణమాఫీ కోసం రూ.18 వేల కోట్లు రైతులకు విడుదల చేసింది. దీంతోపాటు మరికొన్ని స్కీములకు నిధులు సర్దుబాటు చేయాల్సి వచ్చిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దీంతో రైతు భరోసా వాయిదా పడుతూ వస్తున్నది. అయితే డిసెంబర్ నెలలో జరగనున్న స్థానిక ఎన్నికల కంటే ముందే రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేయనున్నట్టు సమాచారం. ప్రతి 10 రోజులకు రూ.1,500 కోట్ల నుంచి రూ. 2 వేల కోట్ల చొప్పున జమ చేసేలా 45 రోజుల్లో కనీసం రూ.7 వేల కోట్లు జమ చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది. రాష్ట్ర వ్యవసాయ శాఖ సాగు లెక్కల ప్రకారం 1.39 కోట్ల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఈ నేపథ్యంలో రైతు భరోసాలో దుబారాను కట్టడి చేసినా పెట్టుబడి సాయం కోసం దాదాపు రూ. 7వేల కోట్లు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు.

**విస్తృత అభిప్రాయ సేకరణ పూర్తి**

ఇప్పుడున్న లెక్కల ప్రకారం ఏడెనిమిది ఎకరాల రైతులకు అంటే దాదాపు 96 శాతం మందికి రైతుభరోసా అందుతుంది. దీనిపై ప్రభుత్వం ఇప్పటికే క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి, ఎన్ని ఎకరాల వరకు ఇవ్వాలనే దానిపై జిల్లాల్లో సభలు నిర్వహించి అభిప్రాయ సేకరణ పూర్తి చేసింది. చాలా మంది రైతులు 10 ఎకరాల వరకు పెట్టుబడి సాయం ఇస్తే సరిపోతుందని అభిప్రాయపడ్డారు. మరికొంతమంది రైతులు ఏడున్నర ఎకరాల వరకు ఇవ్వాలని సూచించారు. అందరి అభిప్రాయాలు తీసుకున్న మంత్రివర్గ ఉపసంఘం ఇప్పటికే కటాఫ్ ఎంతవరకు పెట్టాలనే దానిపై మార్గదర్శకాలకు సంబంధించిన ముసాయిదాను సిద్ధం చేసినట్టు సమాచారం. రైతులు, రైతు సంఘాలు, వివిధ పార్టీల అభిప్రాయాలు ఇప్పటికే తెలుసుకున్నందున, అవసరమైతేనే అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం భావిస్తున్నది. అసెంబ్లీ సమావేశాలను కూడా ఈ నెల మొదటి వారంలో నిర్వహించాలని అనుకున్నప్పటికీ శాసనమండలి చైర్మెన్, అసెంబ్లీ స్పీకర్ విదేశీ పర్యటనలో ఉండటంతో వారు తిరిగిరాగానే ఆ సమావేశాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నారు. ఈ సమావేశాల్లో రైతు భరోసా మార్గదర్శకాలపై చర్చించే అవకాశం ఉంది. మొత్తానికి వ్యవసాయేతర భూములకు ఎట్టిపరిస్థితుల్లోనూ రైతుభరోసా ఇవ్వొద్దని ప్రభుత్వం గట్టిగా నిర్ణయించినట్టు వినికిడి. వ్యవసాయ భూముల్లో వెంచర్లు చేసి ప్లాట్లుగా మార్చిన వాటికి నాలా కిందనే పరిగణించనున్నారు. రోడ్లు, ఇరిగేషన్, ఇండ్లు ఇతరత్రా వ్యవసాయేతర భూములకు మళ్లిన వాటిని రైతు భరోసా జాబితా నుంచి తీసేయాలని నిర్ణయించారు. దీంతో చాలా వరకు నిధుల దుర్వినియోగం తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తున్నది.

# కన్నవారి పేరున సేవ చేయాలనే ఆలోచన రావాలి



**హైదరాబాద్ పెన్ పవర్:**కన్నవారి పేరున పేదవారికి సేవ చేయాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో స్వర్గీయ చిగురు మధుసుధన్‌రావు 15వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు చిగురు విద్యాసాగర్‌రావు గ్రామస్తుల సౌకర్యార్థం నిర్మించిన వాటర్ ట్యాంక్, పశువుల దాహార్తీ తీర్చేలా నిర్మించిన ట్యాంకును ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ సమాజంలో అనేక మంది తమ తల్లిదండ్రుల పేరిట సామాజిక,స్వచ్ఛంద సేవలు చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. అయితే కొంతమంది తల్లిదండ్రులను పట్టించుకోకుండా వదిలివేస్తున్న సంఘటనలు అక్కడక్కడా జరుగుతు న్నాయని అన్నారు. తల్లిదండ్రులను ప్రేమించడం, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని, తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నా రు. అడవిశ్రీరాంపూర్ వాసులకు తాగునీటి సమస్య తీర్చడంతో పాటు అనేక విధాలుగా ఉపయోగపడే విధంగా తన తండ్రి స్మారకంగా విద్యాసాగర్‌రావు వాటర్ ట్యాంకు నిర్మించడం చాలా గొప్పవిషయమని, ఆయన ఆలోచన స్ఫూర్తిదాయమకమన్నారు. ప్రతి ఒక్కరు కన్నవారి పేరున సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఆలయాలపై దాడులను చేస్తే తాట తీస్తాం......

**తెలంగాణ దర్మప్రసార్ సహ ప్రముఖ్ మదురనేని సుభాష్ చందర్**

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో హిందూ ఆలయాలపై రోజు రోజుకు దాడులు పెరిగి పెరిగిపోయాయని వాటిని అదుపు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్య చెందిందని తెలంగాణ రాష్ట్ర విశ్వహిందూ పరిషత్ దర్మప్రసార్ సహ ప్రముఖ్ మధురనేని సుభాష్ చందర్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి హిందూ వ్యతిరేక విధానాన్ని అనుసరిస్తుందని అన్నారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ, సదాశివపేట్ లో వినాయకుని, షంషాబాద్ లో నవగ్రహ విగ్రహాలు ద్వంసం చేయబడ్డాయి. ఇంతకు నిందితులను ఈ ప్రభుత్వం అరెస్ట్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఓ వర్గం మెప్పు పొందడానికి గత ప్రభుత్వానికి హిందూ సమాజం దెబ్బ కోట్టిందన్నారు. ఈ ప్రభుత్వం ఇలాగే అనుసరిస్తే అదే జరుగుతుందని అన్నారు. ఆలయాలపై దాడులు చేసిన దుండగులు సీసీ కెమేరాలో పట్టుబడితే వారికి మతిస్థిమితం లేదని ఈ ప్రభుత్వం చెప్పడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర మతాలకు చెందిన ప్రార్థన మందిరాపై ఆ పిచ్చివారు ఎందుకు దాడులు చేయడం లేదని అన్నారు. కేవలం హిందు ఆలయాలపై మాత్రమే ఎందుకు ఆ మతిస్థిమితం లేని వారు దాడులు చేస్తున్నారని ప్రశ్నించారు. ఇలాగే కొనసాగితే ప్రతిదాడులు తప్పవని హెచ్చరించారు.

# చౌటుప్పల్ లో కొనసాగిన కులగణన



**హైదరాబాద్ పెన్ పవర్:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న కులగణన సర్వే నిర్వహిస్తున్న అంగన్వాడి టీచర్లు, సర్వే లో భాగంగా ప్రతి ఇంటికి స్టిక్కర్ల ను అంటిస్తున్న అంగన్వాడి టీచర్లు

# విష్ణుపురి కాలనీలో పర్యటించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గంలోని 141 డివిజన్లో గల విష్ణుపురి కాలనీలో పర్యటించారు. కాలనీలలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన కమిటీ సభ్యులు.. ప్రధానంగా కాలనీకి అనుసంధానించి బాక్స్ డ్రైన్, న్యూ ఎలక్ట్రిక్ పోల్స్, ట్రాన్స్ఫార్మర్ అలాగే వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాన సమస్య కాలనీకి సంబంధించి వక్ఫ్ బోర్డ్ , బాక్స్ డ్రెయిన్ ఇవాళ ప్రారంభించడం, కరెంటు స్తంభాలు విషయం.. ఓపెన్ నాలా.. ఇందులో వక్ఫ్ బోర్డు భూముల విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళామని దాని గురించి ముఖ్యమంత్రి మంత్రులు అధికారులతో చర్చిస్తున్నామని త్వరలోనే దీనికి పరిష్కారం దొరుకుతున్న ఆశిస్తుందని అన్ని సమస్యలను త్వరగానే పూర్తి చేస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ సెక్రటరీ నాగరాజు ఇతర కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు అధికారులు పాల్గొన్నారు..

## చిట్కూల్ లో సమగ్ర సర్వే

### ప్రారంభించిన మంత్రి కొండ సురేఖ

### డుమ్మా కొట్టిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం చిట్కుల్ లో ఇంటింటి సమగ్ర సర్వే కార్యక్రమాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వే కార్యక్రమంలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కాట శ్రీనివాస్ గౌడ్ గైర్హాజరు అయ్యారు. పటాన్ చెరు కాంగ్రెస్ లో కొత్త, పాత పార్టీ నాయకులు కలిసుండలేకపోతున్నారు. ఎమ్మెల్యే గైర్హాజరవడంపై సమగ్ర సర్వేలో చర్చ మొదలయింది.

## శంషాబాద్ లో బంద్ ప్రశాంతం

**హైదరాబాద్ పెన్ పవర్:**శంషాబాద్ ఎయిర్పోర్ట్ కాలనీ లోని హనుమాన్ దేవాలయంలో దేవుళ్ళ విగ్రహాల ధ్వంసం ఘటనను నిరసిస్తూ హైదరాబాద్ శివారు శంషాబాద్ లో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ తో పాటు వివిధ రాజకీయ పార్టీలు తలపెట్టిన బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఘటనలు నిరసిస్తూ పార్టీలకు అతీతంగా హిందుత్వాదులంతా కాషాయం జండాలు పట్టుకొని శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా నుండి నిరసన ప్రదర్శన చేపట్టారు. జైశ్రీరామ్ నినాదాలతో హోరెత్తించారు. శంషాబాద్ లోని వివిధ ప్రైవేట్ విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. మరోవైపు వ్యాపార, వాణిజ్య రంగ సంస్థలన్నీ స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. హనుమాన్ దేవాలయ ఘటన నిరసిస్తూ పార్టీలకు అతీతంగా హిందుత్వవాదులంతా భారీ ర్యాలీ చేపట్టడంతో పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ పర్యవేక్షణలో పోలీసులు ఎక్కడికి అక్కడ పికెట్లు ఏర్పాటు చేసి పరిస్థితిని పర్యవేక్షించారు.

## పెన్షనర్ల పెండింగ్ సమస్యలు పరిష్కరించండి..

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్, ఎస్ టి ఓ ,జమ్మికుంట శాఖ అధ్యక్షులు గరిగచంద్రయ్య ఆధ్వర్యంలో బుధవారం రోజు స్థానిక ఎస్ టి ఓ జమ్మికుంట కార్యాలయం ముందు టా, ప్ర, రాష్ట్రశాఖ ఆదేశానుసారము పెన్షనర్ల పెండింగ్ సమస్యల పరిష్కారం కొరకు ధర్నా కార్యక్రమం నిర్వహించి ఎస్ టి ఓ, కూనమల్ల సుమన్ కుమార్, కు మెమోరాండం ఇచ్చారు, అనంతరము ఇట్టి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న టా,ప్రా, కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, గౌరవాధ్యక్షులు కట్ట నాగభూషణాచారి, మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డి ఏ లను వెంటనే ప్రకటిస్తూ రెండవ పిఆర్సి ని ప్రకటించి జూలై 2023 నుండి అమలుపరచాలని ప్రస్తుత ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా సిపిఎస్, విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అదేవిధంగా అర్హత కలిగిన ఈపిఎస్ పెన్షనర్లకు పెన్షన్ మంజూరు చేయాలని పెన్షనర్ల కమ్యూటేషన్ తగ్గింపును 15 సంవత్సరముల నుండి 12 సంవత్సరములకు కుదించి స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేస్తూ పెన్షనర్లకు కూడా ప్రత్యేక తెలంగాణ ఇంక్రిమెంట్ ఇవ్వాలని కోరారు, ప్రతి జిల్లాలో వెల్నెస్ సెంటర్ ను ఏర్పాటు చేసి ఈ హెచ్ ఎస్, స్కీం అమలుపరుస్తూ గ్రాట్యుటీ 20 లక్షలకు పెంచుతూ పెన్షనర్లకు మెడికల్ అలవెన్స్ 3000 రూపాయలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు, ఈ ధర్నా కార్యక్రమంలో జమ్మికుంట శాఖ గౌరవ అధ్యక్షులు శీలం మల్లేశం, కూతాడి ప్రభాకర్,ఎండి హసన్, ఎస్ సారభద్రస్వామి, జె రామచంద్రం, భోగం రాజయ్య, ఖాజా మొయినుద్దీన్, జె దేవయ్య, తదితరులు పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# సర్వే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలి




**హైదరాబాద్ పెన్ పవర్:**బుధవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను కలెక్టర్ అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ స్థానిక సంస్థలు, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించారు. తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామపంచాయతీలోని ఆరో వార్డులో, చిగురుమామిడి మండలం రేగొండ పంచాయతీ పరిధిలోని పెద్దమ్మపల్లి గ్రామంలోని 13వ వార్డులో, చిగురుమామిడి మండల కేంద్రంలోని పదోవార్డులో ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని, అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని సూచించారు, సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు. సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని, ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు.

సర్వే విషయంలో అనుమానాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.

సర్వేకు అవసరమైన వివరాలను అందుబాటులో ఉంచుకోవాలని యజమానులకువివరించి చెప్పాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఎంపీడీవో టి. విజయ్ కుమార్, తహసీల్దార్ కె. విజయ్ కుమార్, కార్యదర్శి శ్రీవాణి, చిగురుమామిడి ఎంపీడీవో మధుసూదన్, ఆర్ఐ సంతోష్, కార్యదర్శులు అజయ్ కుమార్, రమేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర సర్వేను తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



**హైదరాబాద్ పెన్ పవర్:**సమగ్ర కుటుంబ సర్వేకై ఇండ్లకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.బుధవారం ప్రారంభమైన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని బి టి ఎస్ కాలనీలో ఆమె తనిఖీ చేశారు. మీడియా ప్రతినిధులతో ఆమె మాట్లాడుతూ, ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని ,అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు .ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ,ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని పునరుద్ఘాటించారు. సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు. సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని , ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అందరు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు సమగ్ర సర్వే విషయంపై విస్తృతంగా టామ్ టామ్ వేయించాల ని ఆదేశాలు జారీ చేశారు. సమగ్ర సర్వేకు వివరాలు ఇచ్చేందుకు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. మూడు స్థాయిల్లో సర్వేను పర్యవేక్షించడం జరుగుతుందని, ఇందుకు సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారి లేదా మున్సిపల్ కమిషనర్ , జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని, అంతేకాక ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్, ఆకస్మికతని ఖీల ద్వారా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, ఎన్యుమరేటర్లు తదితరులు ఉన్న 54?రు.